


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -93 మంగళవారం 17 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## నేటినుంచే రైతుభరోసా

- రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ
- ఎకరాలతో సంబంధం లేకుండావర్తింపు
- సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ





హైదరాబాద్,**జూన్16(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం.

మిగతా 2లో.

## డిజిటల్ గా జనగణన



### గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర హెూంశాఖ

**రెండు దశల్లో గణన, 2027 మార్చి 1 నాటికి పూర్తి చేయాలని లక్ష్యం**

**ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం**

హైదరాబాద్,**జూన్16(జర్నలిస్ట్ వార్త):** దేశవ్యాప్తంగా 16వ జనాభా గణనకు సంబంధించి కేంద్ర హెూంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది 8వ జనగణన కావడం గమనార్హం. ఈ కార్యక్రమాన్ని రెండు దశల్లో డిజిటల్ గా నిర్వహించి, 2027 మార్చి 1 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

మిగతా 2లో.

## మోదీకిసైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

- భారతీయులందరికీ దక్కిన గౌరవమన్న ప్రధానమంత్రి
- ఇరుదేశాల మైత్రికి ఈ పురస్కారం అంకితమని వ్యాఖ్య
- భారత్-సైప్రస్ బంధం మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని పర్యటన



2లో.

## నిలకడగా సోనియా ఆరోగ్యం

సోనియాగాంధీ హెల్త్ బులెటిన్ విడుదల

ఉదర సంబంధిత సమస్యతో ఆసుపత్రిలో చేరిన సోనియాగాంధీ

సోనియా ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు

వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నట్టు వెల్లడి



2లో.

## యోగా డే వరల్డ్ రికార్డుకు రెడీ

### విశాక బీచ్‌లో యోగా ఏర్పాట్లు పరిశీలన

-అధికారులకు పలు సూచనలు చేసిన బాబు





## ఎన్ని కేసులు పెట్టిన భయపడేదిలేదు

- ఇప్పటికే 14 కేసులు..మరో 1400 కేసులు పెట్టుకో
- ఆనాడు తెలంగాణ కోసం జైలుకెళ్లాం
- నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడం
- తెలంగాణ భవన్‌లో మీడియాతో కెటిఆర్

రేవంత్‌రెడ్డికి చెప్పేది ఒక్కటే. నాపై ఇప్పటి వరకు 14 కేసులు పెట్టారు. ఇంకో 1400 కేసులు పెట్టుకో.. అవసరమైతే జైలులో పెట్టుకో. ఏమన్న చేసుకో. భయపడేది లేదన్నారు. తెలంగాణ కోసం ఆనాడు జైలుకు పోయినం. అవసరమైతే తెలంగాణ ప్రతిష్టను పెంచేందుకు తీసుకున్న నిర్ణయం వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తే భయపడేటోడు ఎవడూ లేడు. నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడమని అన్నారు. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం విషయం లేదని కెటిఆర్ విమర్శించారు.



మిగతా 2లో.

## కేబినెట్‌లో చర్చించకుండా మాట్లాడటం సరికాదు

- మంత్రి పొంగులేటిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం
- స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై పొంగులేటి ప్రకటనపై అభ్యంతరం
- కేబినెట్‌లో చర్చించకుండా మాట్లాడటం సరికాదన్న పీసీసీ చీఫ్
- ఒకరి శాఖపై మరొకరు మాట్లాడొద్దని హితవు
- కోర్టు పరిధిలోని అంశాలపై జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సూచన



2లో.

## జూలైలో పక్కాగా స్థానిక ఎన్నికలు?

- మంత్రుల సమావేశం కీలక నిర్ణయం
- ఎన్నికలను జరిపే విషయంలో మల్లగుల్లాలు

హైదరాబాద్,**జూన్16(జర్నలిస్ట్ వార్త):** ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న స్థానిక ఎన్నికలకు ఒక అడుగు ముందుకు పడింది. సోమవారం నిర్వహించిన మంత్రుల సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. జులైలో లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్టు సమాచారం. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలా..? లేదా ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్ పెట్టి తర్వాత పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలా..? అన్నదానిపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఇవాళ కీలక అంశాలపై చర్చ జరిగింది. ప్రధానంగా రైతుభరోసా, స్థానిక సంస్థల ఎన్నికలపైనే డిస్కషన్ జరిగింది



మిగతా 2లో.

# మోదీకి సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారం

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం సైప్రస్ దేశంలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా, సైప్రస్ అత్యున్నత పౌర పురస్కారమైన 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ 3'ను ప్రధాని మోదీ అందుకున్నారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రధాని మోదీకి అందజేశారు. ఈ గౌరవం 140 కోట్ల మంది భారతీయులకు దక్కిందని, ఇది ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన సాంస్కృతిక సంబంధాలకు, సోదరభావానికి, వసుధైక కుటుంబం అనే భావనకు నిదర్శనమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ పురస్కారాన్ని అందుకున్న అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ, సైప్రస్ ప్రభుత్వానికి, అక్కడి ప్రజలకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును భారత్-సైప్రస్ దేశాల మధ్య ఉన్న చిరకాల స్నేహానికి అంకితం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ



గుర్తింపు ఇరు దేశాల శాంతి, భద్రతలు, సార్వభౌమాధికారం, ప్రాంతీయ సమగ్రత, శ్రేయస్సు వంటి అంశాలపై పరస్పర నిబద్ధతను మరింతగా పటిష్టం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో భారత్-సైప్రస్ మధ్య క్రియాశీల భాగస్వామ్యం సరికొత్త శిఖరాలకు చేరుకుంటుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. రెండు దేశాలు తమ పురోగతిని బలోపేతం చేసుకోవడమే కాకుండా, ప్రపంచంలో సురక్షితమైన, శాంతియుత వాతావరణాన్ని నిర్మించడానికి కూడా తమ వంతు సహకారం అందిస్తాయని ఆయన తెలిపారు.

ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటనలో భాగంగా సైప్రస్ చేరుకున్నారు. లార్నాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ సాదరంగా స్వాగతం పలికారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటన భారత్, సైప్రస్ సంబంధాలలో ముఖ్యమైన ప్రగతికి దోహదం చేస్తుందని, ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడుల రంగాలలో కలిసి పనిచేసే అవకాశాలు మరింతగా పెరుగుతాయని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సైప్రస్ పర్యటన ముగించుకున్న అనంతరం, ప్రధాని మోదీ కెనడాకు వెళతారు. అక్కడ జీ7 సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ఆ తర్వాత క్రొయేషియాకు వెళ్లనున్నారు.

# ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు

**హైదరాబాద్,జూన్16(జర్నలిస్ట్ వార్త):**
సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు పెట్టుకునేలా ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఫుట్‌బాల్ ఆడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

ఫార్ములా ఈ కేసులో ఏసీబీ విచారణ అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడారు. ఇలాంటి కేసులు పెట్టి ఏదో సాధిస్తానని రేవంత్‌రెడ్డి అనుకుంటున్నడు. రేవంత్‌రెడ్డికి చెప్పేది ఒక్కటే. నాపై ఇప్పటి వరకు 14 కేసులు పెట్టారు. ఇంకో 1400 కేసులు పెట్టుకో.. అవసరమైతే జైలులో పెట్టుకో. ఏమన్న చేసుకో. భయపడేది లేదన్నారు. తెలంగాణ కోసం ఆనాడు జైలుకు పోయినం. అవసరమైతే తెలంగాణ ప్రతిష్టను పెంచేందుకు తీసుకున్న నిర్ణయం వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తే భయపడేటోడు ఎవడూ లేడు. నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడమని అన్నారు. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం విషయం లేదని కెటిఆర్ విమర్శించారు. ఫార్ములా ఈ రేసులో ఆయన ఏసీబీ విచారణకు హాజరయ్యారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌కు వచ్చిన నేతలతో మాట్లాడారు. 'ఈ ఫార్ములా కార్ రేస్‌పై చర్చ పెట్టాలని అడిగితే రేవంత్‌రెడ్డి పారిపోయిండు. ఫార్ములా-ఈ రేస్‌పై నేనేదో తప్పు చేసిన.. కేసీఆర్ ప్రభుత్వం ఏదో తప్పు చేసిందని అంటున్నవ్ కదా.. దమ్ముంటే చర్చపెట్టు అసెంబ్లీలో పట్టుపడితే పారిపోయిండు. నాలుగు గోడల మధ్యల ఎందుకు.. నాలుగు కోట్ల మంది ముందు మాట్లాడుదామంటే పారిపోయిండు. పోనీ ఇట్ల కాదు బద్నాం క్యాంపెయిన్ ఎన్ని రోజులు నడుపుతవ్..? ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడు అడగని విధంగా నేను అంటున్నా.. నువ్వు ముందుకు రా నేను తప్పు చేయలేదు. నిజాయితీకి ధైర్యం ఎక్కువ కాబట్టి.. అవసరమైతే లై డిటెక్టర్ పరీక్ష చేయించుకుంటా.. నువ్వు కూడా రా అంటే పత్తా లేడు' మండిపడ్డారు. అయినా, మళ్లీ విచారణకు వెళ్లాను. న్యాయస్థానాలపై నమ్మకం ఉన్న వ్యక్తులుగా ఎన్నిసార్లు పిలిచినా వస్తా అని చెప్పినా. పొద్దున నుంచి తొమ్మిది గంటలు ఒకటే ప్రశ్న.. అటు తిప్పి.. ఇటు తిప్పి అడుగుడు. ఇక్కడి నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఫార్ములా ఈ రేస్ పోవద్దని.. మొదటి సంవత్సరం విజయవంతంగా నిర్వహించిన తర్వాత.. రెండో సంవత్సరం కూడా ఇక్కడే ఉండాలని.. ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. తీసుకొని మరి కొంత డబ్బులు చెల్లించాం. ఒక్క రూపాయి కాదు పైసా అవినీతి జరుగలేదు. ఇక్కడి నుంచి పైసా పోయింది అక్కడ ఉన్నది. ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ఏసీబీ అధికారులను అడిగితే సమాధానం లేదు. ఏందంటే..



÷ల్ ఇటు పోయిందా.. ఇటుకేలి పోయిందా.. కుడిచేతిలో నుంచి ఇచ్చిన పైసలు.. ఎడమ చేతిలో నుంచి పైసలు ఇచ్చినవా.. అంటూ పనికి మాలిన ప్రశ్నలు తప్పా.. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం లేదు విషయం. మొన్న చెప్పినా ఇవాళ చెప్పిన.. ఇది లొట్టపీసు కేసు. ఈయన లొట్టపీసు ముఖ్యమంత్రి. వీళ్లతోని ఏది కాదు. పరిపాలన చేతకాదు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ధైర్యం లేదు. దద్దమ్మ రాజకీయంతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొన్న తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ కమిషన్ ముందుకు పిలిచారు. అంతకు ముందు హరీశ్‌రావును కమిషన్ ముందుకు పిలిచారని గుర్తు చేశారు కేటీఆర్. మిమ్మల్ని అందరినీ కోరేది ఒకటే.. ఇది డైలీ సీరియల్‌లా అయిపోయింది. ఒక రోజు పిలుచుడు. ఎట్లాంటే ఒక రోజు పిలుచుడు.. తొమ్మిది గంటలు కూర్చుండబెట్టి.. చాయి తాగిపించి.. ఏం చేస్తాం సర్.. మాకు పై నుంచి ఆదేశాలు ఉన్నయ్.. ఏం చేయాలంటూ అడిగిందే అడుగుతున్నరు' అన్నారు. మనమందరం పార్టీగా దృష్టి సారించాల్సింది రెండు పనులపై. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బరి గీసి, లైన్ గీసి.. ఒక్కో కాంగ్రెస్ నాయకుడిని ఫుట్‌బాల్ ఆడుడెట్లా? ఎట్లా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడగొట్టాలనే దానిపై దృష్టి పెడుతాం. ఈ నెల 21న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి ఆరు సంవత్సరాలు కాబోతున్నది. 2019 జూన్ 21న కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన రోజు. ఆ రోజును సార్‌ని అడిగి పార్టీగా కాళేశ్వరం గొప్పదనం ప్రజలకు చెబుదాం అనే ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కొంత కార్యక్రమాలు చేయాల్సి ఉంది. మనకు నోటీసులు వచ్చుడు పోవుడు రోటీన్. పాత చింతకాయపచ్చడి. దీని గురించి పట్టించుకోవాల్సిన అవసరం.. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పెడితే 15 రోజులు జైలులో పెడుతడు. చేసేది ఏమీ లేదు. లొట్టపీస్ ముచ్చట. రేవంత్‌రెడ్డి భయపడేటోడు ఎవడూ లేడు రేవంత్‌రెడ్డి గుర్తుపెట్టుకో.. నీలాగా లుచ్చా పనులు చేసి.. రూ.50లక్షల బ్యాగులతో దొరికిన దొంగలు ఎవరూ మా పార్టీలో ఎవరూ లేరు. నీలాగా లుచ్చా పనులు చేసి.. అడ్డదారిలో పదవులు కొనుక్కొని ముఖ్యమంత్రి, పీసీసీ ప్రెసిడెంట్ అయ్యే లుచ్చా పనులు చేసినోడు ఎవడూ లేడు' అంటూ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యి ఉండి.. జై తెలంగాణ అనకపోతే నిన్ను ఏం పేరుతో పిలవాలి. ముఖ్యమంత్రిగా ఉండి.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతిరోజూ కించపరిస్తే నిన్న ఏమని పిలవాలే. తెలంగాణ రాష్ట్రాన్ని దివాళా తీసిన రాష్ట్రం అన్నవారిని ఏం అనాలి. తెలంగాణ సీఎంగా ఉండి.. ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ ఇస్తలేరు.. దొంగను చూసినట్లు చూస్తున్నరని అంటే ఏమని అనాలని అన్నారు. ఆయనకు ఒకటే షోకు. నేను నెల రోజులు జైలులో ఉన్న లుచ్చా పని చేసి.. వీళ్లను కూడా కొన్నిరోజులు జైలుపెట్టాలి అన్నదే ఆయనకున్న షోకు, పైశాచిక ఆనందం ఒక్కటే. శాడిస్టులు కొందరు ఉన్నట్లు.. అందుకే ఇవాళ అధికారులకు నేను చెప్పిన.. మీకు పై నుంచి ఆదేశాలు రావొచ్చు చేయని తప్పుకు ఇవాళ కేసీఆర్, హరీశ్‌రావును పిలిచి ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మన కార్యకర్తల, నేతల ఆత్మస్థయిర్యం దెబ్బతీసే ప్రయత్నం కమిషన్ ముందు చేస్తున్నారు. ఇక్కడ ఏసీబీ అని పెట్టి.. ఎలాంటి అవినీతి జరగని కేసులో.. అవినీతి నిరోధకశాఖను ఇన్వాల్వ్ చేశారు. మా ఆర్ఎస్ ప్రవీణ్ అన్న చెప్పిండు.. నా చరిత్రలో ఇంత తుఫేల్ కేసు ఎప్పుడూ చూడలేదు.. 26 సంవత్సరాలు ఐపీఎస్ అధికారిగా పని చేసినా.. ఇలాంటి కేసు చూడలేదన్నారు' అన్నారని కేటీఆర్ తెలిపారు.

# యోగా డే వరల్డ్ రికార్డుకు రెడీ

ఆర్కే బీచ్‌ను సందర్శించి, జిల్లా అధికారులతో మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. వీఐపీల భద్రత, ఇతర ముఖ్యమైన అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక సమీక్ష సమావేశంలో, యోగా దినోత్సవ ఏర్పాట్లకు సంబంధించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో నిరంతర యోగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఈ నెల 21న నిర్వహించనున్న 'యోగాంధ్ర' అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

సమీక్షకు ముందు, ముఖ్యమంత్రి చంద్రబాబు యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఆర్కే బీచ్‌ను సందర్శించి, జిల్లా అధికారులతో మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. వీఐపీల భద్రత, ఇతర ముఖ్యమైన అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక సమీక్ష సమావేశంలో, యోగా దినోత్సవ ఏర్పాట్లకు సంబంధించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. భద్రతాపరమైన అంశాలపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ, "పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి" అని తెలిపారు. పర్యవేక్షణ బాధ్యతలను సెక్రటేరియట్ యూనిట్ సిబ్బందికి అప్పగించాలని, క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీతనం ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. "యోగా నిర్వహణలో మనం



ఒక కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మంది ఒకే ప్రాంతంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం" అని చంద్రబాబు వెల్లడించారు. "ఉదయం నుంచి నేను ఒకసారి కార్యక్రమ స్థలానికి వెళ్లి అన్ని ఏర్పాట్లను పరిశీలించాను. వర్షం వస్తుందనే అంచనాలతో, అనుకోని పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నాం" అని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొంటారని అంచనా వేస్తున్నామని, ఎంతమంది వచ్చినా వారికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గత నెల రోజులుగా లేదా కొద్ది రోజులుగా ఈ కార్యక్రమం కోసం సాధన చేసిన వారందరూ ఇందులో పాలుపంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. పాల్గొనేవారి సౌకర్యార్థం విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు సీఎం వివరించారు. "మొత్తం 34 బారికేడ్లను ఏర్పాటు చేశాం. ప్రతి బారికేడ్‌లో వెయ్యి మంది ఉండేలా స్పష్టమైన మ్యాపింగ్ తయారుచేశాం. వారికి సహాయంగా వాలంటీర్లను, కోచ్‌లను నియమించాం. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు వైద్యులను కూడా అందుబాటులో ఉంచాం" అని చంద్రబాబు తెలిపారు. పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి వంద మందికి ఒక టాయిలెట్ చొప్పున ఏర్పాటు చేశామని, గతంలో వెయ్యి మందికి ఒకటిగా పొరపాటున చెప్పిన దానిని సవరించుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఈవెంట్‌లో పాల్గొనేందుకు వచ్చేవారికి వాహన సౌకర్యాలు, వారు ఎప్పుడు బయలుదేరాలి, ఎప్పుడు కార్యక్రమ స్థలానికి చేరుకోవాలనే విషయాలపై కూడా ముందుగానే స్పష్టత ఇచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా 22 అంశాలలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లేదా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నామని, దాదాపు 22 రికార్డులు వచ్చే అవకాశం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "ఈ రికార్డులను కూడా నమోదు చేయడం కోసం ముందుకు పోతున్నాం" అని చంద్రబాబు వివరించారు. మొత్తం మీద, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పునరుద్ఘాటించారు.

# డిజిటల్‌గా జనగణన

(మొదటి పేజీ తరువాయి)

జనగణనలో భాగంగా తొలిసారి కులాల వారీగా కూడా గణాంకాలను సేకరించనున్నారు. ఈ సమగ్ర ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో పనిచేయనున్నారు. వీరికి సహాయంగా మరో 1.34 లక్షల మంది ఇతర సిబ్బంది కూడా ఈ విధుల్లో పాలుపంచుకోనున్నారు.

జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ఈసారి పూర్తిగా డిజిటల్ రూపంలో జరగనుంది. గణన సిబ్బంది ట్యాబ్లెట్ పరికరాల ద్వారా వివరాలను నమోదు చేస్తారు. అంతేకాకుండా, ప్రజలు తమ వివరాలను తామే సొంతంగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించనుంది. ఇందుకోసం ప్రత్యేక పోర్టళ్లు, మొబైల్ యాప్‌లను అందుబాటులోకి తీసుకురానుంది.

సేకరించిన సమాచారం యొక్క భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. డేటా సేకరణ, బదిలీ మరియు నిల్వ ప్రక్రియలను అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలతో నిర్వహిస్తామని తెలిపింది. 15 సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక సమాచారాన్ని అందించనుంది.

# నేటినుంచే రైతుభరోసా

(మొదటి పేజీ తరువాయి)

ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# నిలకడగా సోనియా ఆరోగ్యం

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ (78) అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి.

న్న రాత్రి సోనియాగాంధీకి అస్వస్థతగా అనిపించడంతో, ఆమె వ్యక్తిగత సిబ్బంది వెంటనే స్పందించి ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రికి తరలించారు. కొంతకాలంగా ఆమె ఉదర సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే నిన్న రాత్రి 9 గంటల సమయంలో ఆమెను ఆసుపత్రిలోని సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో చేర్పించినట్లు గంగారామ్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ తెలిపారు. "సోనియాగాంధీ ఉదర సంబంధిత సమస్య కారణంగా నిన్న రాత్రి ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉంది. వైద్యుల బృందం ఆమె ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షిస్తోంది" అని డాక్టర్ అజయ్ స్వరూప్ ఈరోజు విడుదల చేసిన హెల్త్ బులిటెన్‌లో పేర్కొన్నారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఆమెకు అవసరమైన చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

# జూలైలో పక్కాగా స్థానిక ఎన్నికలు?

(మొదటి పేజీ తరువాయి)

ఇవాళ్టి సమావేశంలో స్థానిక ఎన్నికలపై కీలక నిర్ణయం వెలువడనుందని అంతా భావించారు. అనుకున్నట్టుగానే నిర్ణయం వెలువడినా ఏ ఎన్నికలు ముందుగా నిర్వహిస్తారనేది కేబినెట్ సమావేశంలోనే తేల్చే అవకాశం ఉంది. ఎన్నికల సన్నద్ధతను సీఈవో కు తెలియజేస్తే రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేస్తుంది. అయితే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరుగుతాయి. ఎంపీటీసీలను, జెడ్పీటీసీలను ఓటర్లు ఎన్నుకుంటారు. ఎన్నికైన ఎంపీటీసీలు మండల పరిషత్ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. అలాగే జెడ్పీటీసీలు జిల్లా పరిషత్ చైర్మన్ ను ఎన్నుకుంటారు. పంచాయతీ ఎన్నికల విషయానికి వస్తే.. ఓటర్లు వార్డు సభ్యులకు, సర్పంచ్ కు నేరుగా ఓటు వేస్తారు. ఈ ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఇండిపెండెంట్ గుర్తులపైనే ఎన్నికలు జరుగుతాయి. వార్డు సభ్యులు ఉపసర్పంచ్ ను ఎన్నుకుంటారు. దీంతో పల్లెల్లో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కనుంది.

# కేబినెట్‌లో చర్చించకుండా మాట్లాడటం సరికాదు

## స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై పొంగులేటి ప్రకటనపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అభ్యంతరం

**హైదరాబాద్,జూన్16(జర్నలిస్ట్ వార్త):**



తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల అంశంపై మంత్రి పొంగులేటి చేసిన ప్రకటన పట్ల ఆయన అభ్యంతరం తెలిపారు. కీలకమైన అంశాలను మంత్రివర్గంలో చర్చించకుండా నేరుగా మీడియాతో మాట్లాడటం సరైన పద్ధతి కాదని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో కూడా చర్చించకుండా ఇటువంటి ప్రకటనలు చేయడం తగదని ఆయన స్పష్టం చేశారు. ఒక మంత్రిత్వ శాఖకు సంబంధించిన అంశంపై మరో మంత్రి మాట్లాడటాన్ని మహేశ్ కుమార్ గౌడ్ తప్పుబట్టారు. ఇది సరైన విధానం కాదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా న్యాయస్థానాల పరిధిలో ఉన్న సున్నితమైన అంశాలపై మంత్రులు మాట్లాడేటప్పుడు అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే స్పందించాలని సూచించారు. మంత్రులు తమ శాఖల పరిధిలోని అంశాలపైనే దృష్టి సారించాలని, అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకోవద్దని హితవు పలికారు. ముందుగా పార్టీలో గానీ, కేబినెట్‌లో గానీ చర్చించకుండా బహిరంగ ప్రకటనలు చేయడం వల్ల అనవసరమైన వివాదాలు తలెత్తే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యలు పార్టీకి, ప్రభుత్వానికి కూడా ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంటుందని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో మంత్రులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలని ఆయన కోరారు.

## చెన్నూరులో పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ



**కల్లూరు/జూన్16(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని చెన్నూరు ప్రాథమిక పాఠశాలలో 45 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ ను చెన్నూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ అధికారి మాదల వంశీ కృష్ణ సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పాఠశాలకు అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. రాత పుస్తకాలు పంపిణీ చేసిన మాదల వంశీకృష్ణ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు.

మునుముందు కూడా ఇలాగే సహాయాన్ని అందించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పొట్రు మధు చెన్నూరు ప్రాథమిక పాఠశాల చైర్మన్ గంతోటి సునీత పాఠశాల ఉపాధ్యాయులు,జి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## కుమారున్ని ప్రభుత్వం పాఠశాల లో జాయిన్ చేయించిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు



**కల్లూరు/జూన్16(జర్నలిస్ట్ వార్త):**
మండల పరిధిలోని పాత ఎర్ర బోయినపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో మునగా దివ్య అనే ప్రభుత్వం ఉపాధ్యాయులు తన కుమారుడు మోక్షిత్ ను సోమవారం ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చేర్పించారు. మునగ దివ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామంలో ఎస్జీటీగా పనిచేస్తున్నారు. ఆమె భర్త బుద్ధారపు నాగేశ్వరరావు బ్యాంకులో ఉద్యోగి అయినప్పటికీ దివ్య స్వగ్రామం అయినఎర్ర బోయినపల్లిలో అమ్మమ్మ తాతయ్య దగ్గర ఉంచి ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలను కాపాడే దిశగా పయనిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేదగిరి అశోక్ బుద్ధరపు మోక్షిత్ కు రెండో తరగతిలో అడ్మిషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు దివ్య ను అభినందించారు.

## భూ భారతి చట్టం రైతులకు చుట్టం

**-తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య**



**పర్వతగిరి/జూన్16(జర్నలిస్ట్ వార్త):** భూ భారతి చట్టం రైతులకు చుట్టం అని తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య అన్నారు . సోమవారం మండలకేంద్రంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు పరిశీలించి రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం భూములను ధరణి పేరుతో అతలాకుతలం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సమస్యలను రూపుమాపడానికి గాను భూభారత్ చట్టం తీసుకువచ్చిందన్నారు భూమి సమస్యలు ఉన్న రైతులు సదస్సులో దరఖాస్తు చేసుకుంటే సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే గొప్ప శక్తి సాహిత్యం

**-కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత -డాక్టర్ పసునూరి రవీందర్**




**చెన్నారావుపేట/జూన్16(జర్నలిస్ట్ వార్త):**చెన్నారావుపేట మండలం అక్కల్చెడ గ్రామానికి చెందిన ప్రముఖ యువ రచయిత గాయకుడు పడిదం రాజేందర్ రాసిన అస్మక రాజ్యమే నా తెలంగాణ అనే గేయ కావ్య పోస్టర్ నీ సోమవారం ప్రముఖుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ తొలి కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ పాల్గొని మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు అయినా తెలంగాణలో ఇంత మంచి గొప్ప సాహిత్యంతో తెలంగాణ హిస్టారికల్ సాంగ్ అస్మక రాజ్యమే నా తెలంగాణ అనే గేయ కావ్యం రాయడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణ ప్రాచీన చరిత్రను జల్లెడబట్టి నేటి ఆధునిక వ్యవస్థను వర్ణిస్తూ, తనదైన శైలిలో గొప్ప భావవ్యక్తీకరణ తెలియజేసిన గొప్ప రచయిత పడిదం రాజేందర్ అని కొనియాడారు. ఇలాంటి అనేక గొప్ప పాటలు రాసి రాష్ట్రంలో దేశంలో గొప్ప కవిగా రచయితగా ఎదగాలని అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కవి గాయకులు డాక్టర్ శరత్ చమర్,యోచన,రామంచ భరత్, తాళ్ల సునీల్,రేలా కుమార్ జూపాక శివ ఈ గేయ రచయిత పడిదం రాజేందర్, గాదెపాక బాబు, మారముళ్ల ఆనందం, వేదాంత్ మౌర్య,జనగాం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలమురళి జ్ఞాపకార్థంగా బహుమతులు పంపిణీ



**వైరా/జూన్16(జర్నలిస్ట్ వార్త):** బాలమురళి జ్ఞాపకార్థంగా ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి ప్రధానోపాధ్యాయులు . ఐ. సూర్య కుమారి అధ్యక్షత శైలజారాణి, వారి కుమారులు రాజేష్ రాకేష్ లు సోమవారం బహుమతులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా మండలం సిరిపురం కేజీ జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్లో 2024 .2025 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణి చేశామన్నారు. మొదటి బహుమతిగా 561. మార్కులు సాధించిన గుమ్మా నిరంజన్ కు 11. వేల రూపాయలు . రెండో బహుమతిగా 516 . మార్కులు సాధించిన యంగల హర్ష కు .5000 రూపాయలు మూడో బహుమతిగా 512 . మార్కులు సాధించిన కూరాకుల అలేఖ్యకు .4000. రూపాయలు .511 . మార్కులు సాధించిన పూజల నాగ వైష్ణవి కు 2000 . రూపాయలు అందించడం జరింగిందన్నారు. విద్యా ర్థులందరికీ పులిహోర, స్వీట్స్ పెన్నులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని. ఉపాధ్యాయులు. కందిబండ శైలజా రాణి వారి సోదరులు కొమరగిరి శ్రీనివాస్ కుమార్ మరియు. సామాజిక సేవకుడు షేక్ . లతీఫ్ గ్రామ పెద్దలు. చప్పిడి .చిన్న పెద్దలు ఆవుల . నాగబాబు . ఆంజనేయ స్వామి దేవాలయ పూజారి శ్రీమన్నారాయణ చార్యులు . పూజల రవి దుప్పటి కృష్ణ షేక్ గాలిబి గుమ్మ గోపి సోములపల్లి పుష్పావతి జోన్ పోయిన ముత్తమ్మ కొత్తపల్లి బిక్షం కొత్తపల్లి సామ్రాజ్యం . గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ళు రాలేదని వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన





**పర్వతగిరి/జూన్16(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలంలోని చెరువుకొమ్ము తండాలో తనకు ఇందిరమ్మ ఇళ్ళు రాలేదని ధారావత్ సుమన్ అనే వ్యక్తి సోమవారం తండలోని వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని నిరసన తెలిపాడు. గతంలో తన ఇల్లు కాలిపోయిందని, తనకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరాడు. దీంతో తండాలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడికి చేరి అతని కిందికి దించి సముదాయించి నచ్చ చెప్పారు.

## విద్యుత్ సమస్యల గురించి సంప్రదించండి

**-డీ ఈ ఈ.రాములు**



**సత్తుపల్లి/జూన్16(జర్నలిస్ట్ వార్త):**
సత్తుపల్లి డివిజన్లో ఏ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోనైనా విద్యుత్ సరఫరా లో సమస్యలు, అంతరాయాలు జరిగితే స్థానిక అధికారులను, సిబ్బందిని సంప్రదించాలని సోమవారం డిఈఈ ఎల్ రాములు తెలిపారు. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న నంబర్లను టీజీఎన్పిడిసిఎల్ మార్చినందున కొత్త ఫోన్ నెంబర్లను తెలిపారు. డీఈఈ 8712483728, ఏఈ టెక్నికల్ 8712483729, ఏఈ కమర్షియల్ 8712483730,సత్తుపల్లి ఏడీఈ 8712483791,సత్తుపల్లి టౌన్ ఏఈ 8712483770,సత్తుపల్లి రూరల్ 8712483762, వేంసూర్ ఏఈ 8712483782,రాయుడుపాలెం ఏఈ 8712483757,పెనుబల్లి ఏడీఈ 8712483754,పెనుబల్లి ఏఈ 8712483750,లంకపల్లి ఎఈ 8712483742, కల్లూరు ఏఈ 8712483732, పెద కోరుకోండి 8712483756, తల్లాడ ఏడీఈ 8712483803, తల్లాడ ఏఈ 8712483812, కుర్నవల్లి ఏఈ 8712483799, ఏన్కూర్ ఏఈ 8712483797 సంప్రదించాలని తెలియజేశారు.

## కట్ల. రంగారావు ని ఘనంగా సన్మానం



**వైరా/జూన్16(జర్నలిస్ట్ వార్త):** వైరా ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి స్నేహితులు టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కట్ల రంగారావు ని అతని స్నేహితులుసోమవారం వారి నివాసంలో కలిసి ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. 1984 -85 సంవత్సరంలో వైరాలోని ప్రభుత్వ జిజేసి పాఠశాలలొ కలిసి చదువుకున్న రోజులు గుర్తు చేసుకున్నారు. తమ స్నేహితుడికి కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం లభించడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ అవకాశం కల్పించినందుకు కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంల్లో సూతకాని. కృపానందం, మల్లెల. రవీంద్ర ప్రసాద్, బత్తుల శ్రీనివాస్, బుగ్గినేని సైదులు, అతాహుల్ల, గజ్జల నరసింహారావు, కట్ల కోటయ్య, ఎస్కే మస్తాన్, ఎస్.కె మీరా, దానయ్య, చిట్టిబాబు, కరెంటు నాగేశ్వరరావు, చింతమాల రవికుమార్, కేశ రామారావు, బోనాల సీతారాములు తదితరులు ఉన్నారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**పర్వతగిరి/జూన్16(జర్నలిస్ట్ వార్త):**
పర్వతగిరి మండలం ఇస్లావత్ తండ గ్రామ పంచాయతీ పరిధిలో స్కూల్, విధి దీపాలు కొరకు నూతన కరెంటు ట్రాన్సఫర్మార్ సోమవారం ఏర్పాటు చేశారు. పర్వతగిరి ఏ డీ ఈ బి. తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో గిరిజన తండాలో కరెంటు సమస్య లేకుండా చేయాలి అని ఇస్లావత్ తండ గ్రామ మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్.అన్నారు. ఈ కార్యక్రమంల్లో ఇస్లావత్ హరిసింగ్. బోడ రాజేందర్. ధరంసోత్ సురేష్. ఇస్లావత్ శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి 25 కేజీ ల బియ్యం అందజేత



**చెన్నారావుపేట/జూన్16(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని నంబర్ వన్ కాలనీకి చెందిన.కొంకటి రవి సతీమణి కొంకటి కట్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తొగరు చెన్నారెడ్డి సోమవారం 25 కిలోల బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో మాదాసి ప్రవీణ్, టేకుల కుమార్, జంగిలి రాజేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## చిన్నారుల ఆశీర్వదించిన సత్తనపల్లి వీర రాఘవులు



**తల్లాడ/జూన్16(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో డివి కాలనీ కుటుంబరావు లక్ష్మి కుమార్తె కుమారుడు పంచ కట్టు ఓణీలు ఫంక్షన్ కి సోమవారం డిబి కాలనీ పెద్దమనుషులు నర పోగు ప్రసాద్, రేగుల శ్రీనివాసరావు చేతుల మీదగా గిఫ్ట్ అందించి చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎలమర్తి సులేమాన్, రిపోర్టర్ బోనాసి శ్రీనివాసరావు, రాఘవులు,జర్నలిస్ట్ వార్త న్యూస్ పేపర్ ఖమ్మం బ్యూరో నారపోగుల ప్రసాద్తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ




**రాయపర్తి/జూన్16(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కొండాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సకాలంలో ఇంగ్లను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎనగందుల మురళి, ఉల్లెంగుల నర్సయ్య, కాంచనపల్లి వనజ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# కంచ కట్టయ్య చూపిన మార్గంలో యువత నడుచుకోవాలి

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య






**చెన్నారావుపేట/జూన్16(జర్నలిస్ట్ వార్త):** కంచ కట్టయ్య చూపిన మార్గంలో యువత నడుచుకోవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో కంచ కట్టయ్య యాది సభను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీర్ల అయిలయ్య పాల్గొని కంచ అయిలయ్య తో కలిసి,కంచ కట్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఏర్పటు చేసిన సభలో పాల్గొని మాట్లాడుతూ.కంచ ఐలయ్య రాసిన నేను హిందువునా అనే పుస్తకం రాష్ట్రంతో పాటు దేశంలో ఒక చర్చగా మారిందని, కంచ కట్టయ్య ,కంచ అయిలయ్య ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతరని అన్నారు. మూఢ నమ్మకాలు వద్దు సైన్స్ ముద్దు అనే దిశగా ప్రయాణించి అందరికి ఆదర్శంగా ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం ఆయన పేరు మీద పాటశాలను ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థులకు సైన్స్ పైన, ఇంగ్లీషు పైన మంచి అవగాహన కల్పించి ఉన్నత స్థాయి కి తీసుకొని వెళ్ళటం చాలా గొప్పగా ఉందన్నారు. ఈ సందర్భంలో కంచ కట్టయ్య మరణించడం చాలా బాధాకరమన్నారు.కంచ కట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్, కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, మట్టి మనిషి కొల్లూరి సత్తయ్య, డాక్టర్ ప్రసాద్ రావు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, గద్వాల ఇంచార్జ్ సరిత తిరుపతయ్య, బిషప్ జోసఫ్ డిసోజ , ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ రవీందర్ యాదవ్, ప్రొఫెసర్ రామయ్య షెఫర్డ్, సిపిఎం రాష్ట్ర నాయకులు రాములు, టీపీసీసీ ఓబీసీసెల్ వైస్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్, తోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా,కుల సంఘాల నాయకులు , మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పిల్లలకి బ్యాగులు పుస్తకాలు పంపిణీ





**కల్లూరు/జూన్16(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామపంచాయతీ లొ నాలుగు అంగనవాడి సెంటర్ లోని చిన్నారులకు ఉచితంగా బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బలపాలు, పలకలు విద్యకు అవసరమయ్యే సామాగ్రిని అదే గ్రామానికి చెందిన పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ ఔదార్యంతో సోమవారం పంపిణీ చేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు,పోట్రు ప్రవీణ్ కుటుంబ సభ్యులు పాల్గొని పిల్లలకు బ్యాగులు పుస్తకాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లోని పిల్లలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానికులు, అంగన్వాడీ టీచర్లు కోరగా వారి అభ్యర్థన మేరకు ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ దాతృత్వంతో పిల్లలకి విద్యాసామాగ్రిలను అందించడం జరిగిందని అన్నారు. అమ్మఒడి తరవాత పిల్లలు మానసిక వికాసం, విద్యాభ్యాసంతో ప్రపంచాన్ని పరిచయం చేసుకోగలిగేది అంగన్వాడి కేంద్రాలేనని అక్కడి నుంచే పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాదివేయాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు. మంచైనా చెడైనా త్వరగా అర్థం చేసుకొని అవలంబించే మనస్తత్వం చిన్నపిల్లల్లో ఉంటుందని అన్నారు. కావున పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని అంగన్వాడి సెంటర్లకు పంపించి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తోడ్పడాలని సూచించారు. అనంతరం అంగన్వాడి సూపర్ వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్లు పోట్రు విజయలక్ష్మి, మునగా ఆదిలక్ష్మి, కారుమంచి యశోద, కోట సుమలత ఆధ్వర్యంలో సుమారు పదిమంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ యస్ కే సైదులు, ట్రస్టు సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి దందాను అధికారులు

# పట్టించుకోవడం లేదు

### -సొసైటీ సభ్యుడు నాగేశ్వరరావు





**సత్తుపల్లి/జూన్16(జర్నలిస్ట్ వార్త):** రేజర్ల పెద్ద చెరువులో మట్టిని అక్రమంగా తోడేస్తున్నారని సొసైటీ సభ్యుడు నాగేశ్వరరావు చెబుతున్నాడు. అధికారులు మామూలు తీసుకొని మట్టి తవ్వకాలను పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. కనీసం సొసైటీ అనుమతి కూడా తీసుకోలేదు అంటున్నారు. మట్టి మాఫియా వ్యవహారంపై అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడంతో అక్రమార్కులకు ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందంటున్నారు. అంతేకాకుండా రూల్ ప్రకారం చెరువులో మట్టి రెండు అడుగులు మించి లోతు పెట్టకూడదని కానీ వీళ్లు నిబంధనలకు విరుద్ధంగా పెద్ద పెద్ద గోతుల తవ్వి వదిలివేస్తున్నారు. రూల్ ప్రకారం చెరువు మట్టి రెండు అడుగులు లోతు తవ్వి ఆ మట్టిని ఆ ఆయకట్టు రైతుల పొలం లోకి మాత్రమే తొలకం జరపాలి. కానీ ఇక్కడ చెరువు లో నిబంధనలకు విరుద్ధంగా ఇష్ట రీతిన ఎక్కడ పడితే అక్కడ ఇష్టారీతిన గోతులు తవ్వి ఆ మట్టిని ఎక్కడకు తరలిస్తున్నారు అని సొసైటీ సభ్యుడు అడుగు చున్నారు. ఆ గోతులలో నీటికోసం వచ్చిన పశువులు, మనుషులు కూడా లోతు తెలియక ప్రాణాల మీదకు వస్తుంది.ఇకనైనా అధికారులు ఇటు వైపు చూసి మట్టి తొలకాలు ఆపవలసిందిగ కోరుచున్నాడు.

# పేద విద్యార్థులకు బాసటగా మహా ఆది సేవ సంస్థ

### డాక్టర్ సినపల్లి విజయకుమార్



**వర్ధన్నపేట/జూన్17(జర్నలిస్ట్ వార్త):** పేదరికముతో చదువుకోలేని విద్యార్థులకు మహా ఆది సేవ సంస్థ బాసటగా ఉంటుందని సంస్థ సభ్యులు డాక్టర్ సినపెల్లి విజయకుమార్ అన్నారు. సోమవారం మహా ఆది సేవ సమితి అద్వర్యంలో వర్ధన్నపేట మండలంలోని లేబర్తి గ్రామానికి చెందిన కడు బీద విద్యార్థిని తాటికాయల యాదగిరి( లేట్ ) కుమార్తె అరుంధతి ఎం ఎల్ టి వోకేషనల్ హన్మకొండలో ని మాస్ ఒకేషనల్ కాలేజీలో సంవత్సరం క్రితం కోర్స్ పూర్తి చేసి కోర్స్ ఫీజు బకాయి ఉండడం వలన సర్టిఫికెట్స్ కాలేజీ దగ్గరే ఉన్నాయని మాస్ సభ్యుల ద్వారా తెల్సుకొని బకాయి కట్టావాల్సిన రూ.7000 రూపాయలు మాస్ సంస్థ లోని కార్పుస్ ఫండ్ నుండి చెల్లించి అరుంధతి కి సర్టిఫికెట్స్ ఇప్పించడం జరిగినదనీ తెలిపారు.ఖమ్మం జిల్లా వెంకటయపాలెం గ్రామానికి చెందిన నంద్రు సాయి కిరణ్ కాకతీయ మెడికల్ కాలేజీలో లో ఎంబిబిఎస్ 3 వ సంవత్సరం చదువుతున్న కడు బీద పరిస్తుతులలో ఉండి.. హాస్టల్ ఫీజు , మెస్ ఫీజు కి కట్టడానికి ఇబ్బందిగా ఉండి.. ఒక్కే పూట భోజనం చేస్తున్నాడని" మాస్" దృష్టికి రావడంతో సాయి కిరణ్ కి.. మెస్ ఛార్జిల నిమిత్తం రానున్న 10 నెలలకు నెలకు రూ. 3000/- చొప్పున సహాయం చేయదలచి.. మొదటి నెలకుగాను రూ. 3000/- రూపాయలు అందించినట్లు తెలిపారు. మహా ఆది సేవ సంస్థ మాస్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు రూ. 2200000/( ఇరవై రొండు లక్షల రూపాయలు) రొండు తెలుగు రాష్టాలలో పెదవిద్యార్థులకు సహాయం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బోరగాల మొహన్ రావు మాట్లాడుతూ మహనీయుడు అంబేద్కర్ నినాదం “”పే బ్యాక్ టు ధి సొసైటీ “” లో భాగంగా “”మాస్””సంస్థ గొప్ప బృహత్కర కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.. మాదిగ కులంలో ఆర్థికంగా సెటిల్ అయినవాళ్లు పేద విద్యార్థుల గురుంచి పెద్ద మనస్సు తో అలాచన చేసి.. ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు. అవసరం ఉన్న విద్యార్థులు మాస్ జిల్లా బాద్యులు డాక్టర్ విజయ్ కుమార్ సీనపల్లిని 9010730380 లో సంప్రదించ గలరని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మాస్ ప్రతినిధులు డాక్టర్ బోరగాల రాజ్ మోహన్, డాక్టర్ వర్కలా మహేందర్, వరంగల్ జిల్లా మాస్ బాద్యులు డాక్టర్ విజయ్ కుమార్ సీనపల్లి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్





**తల్లాడ/జూన్16(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలోని రైతు వేదికలో సోమవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లొ మల్లవరం గ్రామ రైతులు సోదరులు ప్రసంగాన్ని విన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో రాజేంద్ర ప్రసాద్ గౌడ్ , తల్లాడ మండల ఎమ్మార్వో సురేష్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కటికి కిరణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు , అయినాల రామలింగయ్య, రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడిని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు



**నర్సంపేట/జూన్16(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తునుగుల అంబేద్కర్ కి ఇటీవల ఓ ప్రమాదంలో కాలికి గాయం కావడంతో సోమవారంబిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ కార్యకర్తలతో కలిసి పరామర్శించారు. వైద్యుల సూచనలతో తగు జాగ్రత్తలు తీసుకొని, త్వరగా కోలుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వారి వెంట బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, గడల కుమార్, బిజెపి నాయకులు కట్ల రామచంద్ర రెడ్డి, నియోజకవర్గ మండల అధ్యక్షులు సందీప్, నాయిని అశోక్, రాధరపు అశోక్, జూలూరు మనీష్, అచ్చ దయాకర్, కొంకిసా విగ్నేష్ గౌడ్, మురహరి విజయ్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న

## పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట/జూన్16(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణానికి చెందిన 9,19, వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులను సోమవారం టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు కాట ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, కొలువుల వెంకటేశ్వర్లు, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, 17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్, 19వ వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండి రాజేష్, చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, వార్డు ఆఫీసర్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామికి వెండి గొడుగులు,

# ధనస్సు,విల్లు కొరకు నగదు అందజేత



**గణపురం/జూన్16(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమం అనంతరం గణపురం వాస్తవ్యులు రాచర్ల సరోజన ఆనందం దంపతులు శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి కి వెండి గొడుగులు వెండి ధనస్సు విల్లు తయారీ కొరకు రూ.40,000 నగదు ను ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేశారు. ఈ సందర్భంగా రాచర్ల ఆనందం మాట్లాడుతూ మన గణపురం గ్రామంలోని రామాలయం ఎంతో అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని ఆ అభివృద్ధిలో భాగంగా నా వంతుగా శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారికి వెండి గొడుగులు, విల్లు, ధనస్సును అందజేయటం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కమిటీ, సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్, బండారు శంకర్, బటిక స్వామి, మాదాస్ అర్జున్, బూర రాజగోపాల్, మాదాస్ మొగిలి,దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, ఉయ్యాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపి

# మహనీయుడు మంద కృష్ణ మాదిగ



**వర్ధన్నపేట/జూన్17(జర్నలిస్ట్ వార్త):** వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపి మహనీయుడు మంద కృష్ణ మాదిగనే అని వికలాంగుల పురం జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీం,వరంగల్ జిల్లా ఇన్చార్జి ఎం ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ అన్నారు. సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, వికలాంగుల సంగం ముఖ్య నాయకుల సమావేశాన్ని నియోజకవర్గ నాయకులు అమ్మిరాజు స్వామి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా వి హెచ్ పి హెచ్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీం వరంగల్ జిల్లా ఇన్చార్జి ఎం ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ గార్లు హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సామాజిక ఉద్యమాల ద్వారా ఇటీవల భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి చేతుల మీదుగా తీసుకున్న సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకోవాలన్నారు. వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపి గౌరవాన్ని ప్రసాదించి చేయూత పెన్షన్ల కొరకై పోరాటం చేసి పెన్షన్లు పెంచి వికలాంగుల గౌరవాన్ని పతాక స్థాయిలో నిలబెట్టిన నాయకుడిని సన్మానించడం కొరకే ఈ నెల 19న హైదరాబాద్ కు నియోజకవర్గ కేంద్రంలోని వికలాంగులు ప్రతి ఒక్కరు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ, వర్ధన్నపేట మండలం ఇన్చార్జి అయిత రాజు మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు మల్లేష్ మాదిగ, వికలాంగుల పోరం మహిళా జిల్లా అధ్యక్షులు బిర్రు హైమావతి మాదిగ,ఎం ఎస్ పి నాయకులు సంజీవ నూలేందర్, సభ్యులు సుజాత,సుశీల కొమురయ్య,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ కు అభినందనలు తెలిపిన టీఎన్జీవో నేతలు



**హనుమకొండ/జూన్17(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నాయకులునూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ షబరీష్ ఐఏఎస్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేతలు రాము నాయక్, పెన్షనర్ల సంఘం నేతలు సర్వర్ హుస్సేన్, గోవర్ధన్ జిల్లా టీఎన్జీవో నేతలు సురేష్, శ్రీనివాస్, రాజీవ్, ప్రణయ్, పృధ్వీ,మెహబూబ్ ,అజీమ్ ,రమేష్ ,ఫాతిమా, సురేఖ,నాగరాణి గ్రేస్,చైతన్య, రవళిక, నిఖిల్, సుధాకర్, సాయి, రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# యోగ తో ఎన్నో ప్రయోజనాలు






**రాయపర్తి/జూన్16(జర్నలిస్ట్ వార్త):**యోగతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ఆయుష్ డాక్టర్లు కొండూరి రవి, గజవెల్లి ఉషారాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థులకు యోగ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు.యోగ చేయడం వల్ల శారీరక,మానసిక, ఆరోగ్యానికి మేలు జరుగుతుందని అన్నారు. యోగ ఉత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంచుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాసనాలను వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సరిత, యోగా శిక్షకులు విష్ణు, కల్పన, శ్రీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సంక్షేమ పథకాలను

# ప్రజలకు వివరించాలి



**రాయపర్తి/జూన్16(జర్నలిస్ట్ వార్త):**భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమాన్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ స్వతంత్ర భారతవని లో గత 11 సంవత్సరాల సూపరిపాలనపై సంబరాలు నిర్వహించామని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని అన్నారు. దేశ వ్యాప్తంగా నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పథకాలు, సాధించిన ఆరి?క ప్రగతి ఫలాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామగ్రామాన మోదీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేప్పాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు వారీ కుటుంబ సభ్యుల సంఖ్య ప్రకారం ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలన్నారు.140 కోట్ల మంది భారతీయుల ఆశీస్సులతో, అందరి భాగస్వామ్యంతో మన దేశం వివిధ రంగాలలో వేగవంతమైన మార్పులకు సాక్ష్యంగా నిలిచిందని, 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్' అనే సూత్రాలతో నడుస్తున్న బీజేపీ ప్రభుత్వం వేగంతో పాటు సున్నితత్వంతో మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభివృద్ధి వరకు, ప్రజలకు సంబంధించిన అందరినీ కలుపుకొని పోయేతత్వంతో సమగ్ర అభివృద్ధిపై దృష్టి సాధించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మందపురి రాజు మాజీ మండల ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్,యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్,బిజెపి మండల నాయకులు రాజశేఖర్,సురేష్ నాయక్,నరేష్ నాయక్,యువమోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్,యువ మోర్చా నాయకులు శ్రీకాంత్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు ఇబ్బందులు లేకుండా చేయడమే

# భూభారతీ చట్టం లక్ష్యం

### తల్లాడ మండలం అధ్యక్షులు కాపా సుధాకర్





**తల్లాడ/జూన్16(జర్నలిస్ట్ వార్త):** రైతులకు ఇబ్బందులు లేకుండా చేయడమే భూభారతీ చట్టం లక్ష్యంఅని తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ అన్నారు. సోమవారం గొల్లగూడెం గ్రామంలో భూభారతీ సదస్సులో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ హాజరై మాట్లాడుతూ దేశ చరిత్రలో అరుదైన చట్టం భూభారతి చట్టమన్నారు.రైతుల భూములు సర్వే చేయించి సంపూర్ణంగా సరిహద్దులు గుర్తించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడమే ఈ చట్టం లక్ష్యంమని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి చట్టం రైతుల హక్కులను కాల రాసిందన్నారు. అసలు రైతును ఆగం చేసింది. టిఆర్ఎస్ నాయకులేనని, వాళ్లకు కావాల్సిన వ్యక్తులకు భూములు కట్టబెట్టి తిరిగి సవరణ చేసే అవకాశం లేకుండా ధరణి చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. పది ఎకరాల భూమి ఉంటే 17 ఎకరాలకు పాస్ బుక్కులు అందించన్నరన్నారు.ఎన్నికల ముందు చెప్పినట్టుగా ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో వేసాం భూ సంస్కరణ ల చట్టంలో భాగంగా రాష్ట్రంలో 26 లక్షల ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచింది. దానిని బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టంలోని పార్ట్ బి లో పెట్టింది.. ఎటువంటి విచారణ చేయలేదన్నారు. భూభారతి చట్టం ద్వారా ఆ అసైన్డ్ భూములన్నిటిని విచారించి అర్హులైన హక్కుదారులందరికీ భూ పట్టాలు ఇచ్చి వారి భూమిలో కూర్చోబెడతాంమన్నారు.భూమిలేని పేదలకు సాగుభూమి, ఇళ్ల స్థలాలు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోని అసైన్డ్ కమిటీలను భూభారతి చట్టంతో తిరిగి ప్రారంభిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల తాసిల్దార్ రెవిన్యూ అధికారులు గొల్లగూడెం రైతు సోదరులు వీరారెడ్డి, ఎర్రి నరసరావు, అంజి కటికి కిరణ్ ఈ రెవిన్యూ సదస్సులో పాల్గొన్నారు.

# కల్లూరు లో దాతల సహకారం మరువలేనిది

### -డిపో మేనేజర్ రాజ్య లక్ష్మి -గురు పౌర్ణమికి అరుణాచలం - సూపర్ లగ్జరీ బస్సుఏర్పాటు

-ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందిస్తున్న సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి కృషి అభినందనీయం

మార్కెట్ చైర్మన్ భాగం నీరజా నీరజ ప్రభాకర్ చౌదరి





**కల్లూరు/జూన్16(జర్నలిస్ట్ వార్త):** నూతన బస్టాండ్ నందు గత నాలుగు సంవత్సరాలుగా వేసవికాలం పురస్కరించుకొని ప్రయాణికులకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడం జరిగిందని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి అన్నారు.

90 రోజులు కాలం పూర్తి కావడంతో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, మున్సిపాలిటీ ఈవో నాగేశ్వరావు తో కలిసి ముగింపు కార్యక్రమం సందర్భంగా ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఉచిత మజ్జిగ పంపిణీ లో కల్లూరు మండల ప్రజలు ఇతరులకు ఆదర్శంగా నిలిచారు అని అన్నారు.ఆర్టీసీ పలు విధమైన స్కీములను ప్రయాణికులకు అందించడం జరుగుతుందని ఈ నెల 27న మద్ది, ద్రాక్షారామం, ద్వారకా తిరుమల, వాడపల్లి, పెనుగొండ దేవాలయాలకు ఒకరోజు ట్రిప్ కేవలం 1000 రూపాయలతో బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని కోరారు. అదేవిధంగా వచ్చేనెల ఎనిమిదో తేదీన అరుణాచలం కు ప్రత్యేక పార్టీ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు ఆర్టీసీని ఆదరించాలని ఇదే సహకారం నిరంతరం కొనసాగింప చేయాలని అన్నారు. ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి మాట్లాడుతూప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంలో ముందున్న సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి గారికి కృషి అభినందనీయమని అన్నారు. మంచి మంచి కార్యక్రమాలు చేపట్టడం హర్షించదగిన విషయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఇంత మంచి కార్యక్రమం విజయవంతం చేసిన విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈవో నాగేశ్వరరావుతో పాటు కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, అన్నంరాజు,భాగం ప్రభాకర్ చౌదరి,లైన్స్ క్లబ్ అధ్యక్షులు చలవాది నగేష్,గంగుల నారాయణరావు,నోటి కృష్ణారెడ్డి,వేము దినాకర్, శివకుమార్,బొల్లం రామారావు, నెంబర్ వెంకట్,పొన్నూరు వెంకటేశ్వరరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణ

## ఎర్రజెండా భూపోరాటాలతోనే పేదలకు భూములు

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావుడు -వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరికలు






**హనుమకొండ/జూన్17(జర్నలిస్ట్ వార్త):** కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పలువేల్పుల గ్రామానికి చెందిన వివిధ పార్టీల వారు 40 కుటుంబాలు సిపిఐ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సిపిఐలో చేరిన వారికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో రానున్న రోజులలో కమ్యూనిస్టులకే భవిష్యత్తు ఉంటుందని, ప్రజలు చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం సిపిఐ ఉద్యమిస్తున్నదని,ముఖ్యంగా నిరుపేదలైన గుడిసెవాసులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలకు పట్టాల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు. ఎర్రజెండా పోరాటాలతో పేదలకు భూములు దక్కుతాయని, ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, ఎన్ ఎ స్టాలిన్, జిల్లా నాయకులు ఎదునూరి వెంకట్రాజం, మునిగాల బిక్షపతి, కొట్టేపాక రవి, ఎషబోయిన శ్రీనివాస్, మాలిత్ శంకర్ నాయక్, దామెర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ లో చేరిన వారిలో అలువాల రాజు, జూకంటి పద్మ, దేవరకొండ రమేష్, గడ్డం దేవేందర్, పల్లె బాబు, సింగరవేణి కిష్టయ్య, దేవరకొండ కేతమ్మ, చెర్లంచ శంకర్, నక్క రవి వారితో పాటు 40 కుటుంబాలు ఉన్నాయి.